ౖగామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 10-05-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-05-10 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-05-11 | 2022-05-12 | 2022-05-13 | 2022-05-14 | 2022-05-15 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 15.0 | 9.0 | 12.0 | 6.0 | 15.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 37.2 | 37.6 | 37.2 | 37.8 | 38.9 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.0 | 24.6 | 25.1 | 25.7 | 25.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 79 | 75 | 78 | 72 | 71 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 50 | 47 | 48 | 46 | 45 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 5.0 | 5.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 260 | 270 | 270 | 250 | 270 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 6 | 7 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 37-38 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 23-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేసవి వేరుశనగ విత్తుకొనే రైతులు పంటలో రసం పీల్చు పురుగులు మరియు శిలీంద్రపు తెగుళ్ళు ఆశించకుండా విత్తన శుద్ధి తప్పకుండా చెయ్యాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి టెబుకొనజోల్ 1 గ్రా. (లేదా) మాంకోజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొప్పున విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున వేసవి దుక్కులు లోతుగా దున్ని ఖరీఫ్ పంటలకు నేలను సిద్ధం చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరిలో కాండం కుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణకు టిల్ట్ @ 1 మి.లీ./లీ. (లేక) టెబుకొనజోల్ @ 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| పశుగ్రాసం మేజ్ | • నీటి వసతి గల భూముల్లో జొన్న, మొక్కజొన్న మరియు సజ్జ రకాల పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చు మరియు 45-50 రోజుల తర్వాత పచ్చిగడ్డి కోసుకోవచ్చు. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వు చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భిఊమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| రైన్ వాటర్ హార్వేస్టింగ్ | • ప్రస్తుతం అక్కడక్కడ వేసవి వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు నేలను మెత్తగా దుక్కి చేసి చదును చేయాలి. దీని వలన నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది అంతేకాక పురుగుల గుడ్లు, ప్యూపాలు మరియు ఇతర శిలీంధ్ర బీజాలు ఎండకు బయటపడి నశించిపోతాయి. |